# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



జలవిహార్ సమావేశానికి బయలు దేరి వెళ్తున్న ర్యాలీని ప్రారంభిస్తున్న కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ, మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, నాయకులు తూంకుంట అరుణ్‌కుమార్



గుడిమల్కాపూర్ చౌరస్తా నుంచి బయలుదేరిన కార్వాన్ బీఆర్ఎస్ నాయకులతో మిత్రకృష్ణ

కార్వాన్, అక్టోబర్ 30 : రాబోయేది ప్రజా ప్రభుత్వమైనటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకుగాను ట్యాంక్‌బండ్‌లోని జలవిహార్‌లో బీఆర్ఎస్ జంట నగరాల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొనేందుకుగాను కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, సీనియర్ నాయకుడు తూంకుంట అరుణ్ కుమార్‌లతో కలిసి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లారు. కార్యక్రమంలో శివరాత్రి రాములు, యాద శ్రీనివాస్ గుప్తా, అంబటి శ్రీనివాస్, కిశోర్, శ్రీకాంత్, నరహరి చారి, మోహన్, కిశోర్, రఘునాథ్, ఆజంఖాన్, లడ్డుఖాన్, మంజుల, జ్యోతిరాజ్, జ్యోతి, నరేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ విజయం ఖాయం

మెహిదీపట్నం, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ గెలుపొందడం ఖాయమని నాంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం జలవిహార్‌లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆయన వెంట నాయకులు ప్రదీప్ కుమార్ అగర్వాల్, అబ్దుల్ కలీం, జకీఉల్లా ఖాన్ ఉన్నారు.



చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డిని కలిసిన మహిళ సంఘాల సభ్యులు



జలవిహార్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్, నాయకులు ప్రదీప్ కుమార్ అగర్వాల్, అబ్దుల్ కలీం, జకీఉల్లా ఖాన్

చాంద్రాయణగుట్ట, అక్టోబర్ 30 : తెలంగాణ ప్రగతి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల నాయకురాలు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ బాట ప్రజల బాట అని.. కాంగ్రెస్,బీజేపీ నాయకులను నమ్మితే ఆగమైతమని సీతారాంరెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు.



ఎన్నికల్లో రాజకీయ నాయకులు నియమాలను పాటించాలని కార్వాన్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కొమరయ్య అన్నారు. సోమవారం లంగర్‌హౌస్‌లోని గోల్కొండ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ల పర్వం నవంబర్ 3న ప్రారంభం కానున్నదని, నవంబర్ 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. సమావేశంలో ఏఈఆర్వోలు శశి రేఖ, అహల్యా రెడ్డి, వెంకటేశ్, శ్రీనాథ్, విజయశ్రీ, అకౌంట్ ఆఫీసర్ మల్లికార్జున శర్మ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 30**

## ఎన్నికలు సజావుగా నిర్వహిస్తాం

కార్వాన్, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహిస్తామని కార్వాన్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి డి. కొమరయ్య తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఆర్ఓతో పాటు నలుగురు ఏఆర్ఓలు మొత్తం 30 మంది అధికారులు ఎన్నికల బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల నేపథ్యంలో సోమవారం మోడల్ పోలింగ్ బూత్‌ల పేరుతో ఏర్పాటు చేసిన 5 పోలింగ్ బూత్‌లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అహల్య, అధికారులతో కలిసి పరిశీలించారు. టప్పాచబుత్రాలోని మెస్కో కళాశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ బూత్‌ను కొమరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,54,905 ఓటర్లు ఉన్నారని,114 ప్రాంతాల్లో 311 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సారి కొత్తగా యాక్సిలరీ పోలింగ్ బూత్ పేరుతో మరో 5 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడంతో మొత్తం 316 ఏర్పాటు చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. 5 మోడల్ పోలింగ్ బూత్‌లను టప్పాచబుత్రాలోని మెస్కో కళాశాల భవనంలో, కేంద్రీయ విద్యాలయం నం.1 పాఠశాలలో మోడల్ పోలింగ్ బూత్ నం.129, రాంసింగ్ పురాలోని అన్నపూర్ణ ఐటీఐ భవనంలో బూత్ నం.133, హకీంపేట్‌లోని మెరికాలో బూత్ నం. 222, సాలార్‌జంగ్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో బూత్ నం. 327లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కార్వాన్ నియోజకవర్గం డీఆర్సీ సెంటర్‌గా మాసాబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఏర్పాటు చేశారు. డిసెంబర్ 4న ఓట్ల లెక్కింపు కూడా ఇక్కడే ఉంటుందని అధికారులు తెలిపారు.



మెస్కో కళాశాలలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి కొమరయ్య, ఏఆర్ఓ అహల్య

## కులమతాలకు అతీతంగా అభివృద్ధి



కులమతాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేశామని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్ మెరాజ్ అన్నారు. సోమవారం రెడ్‌హిల్స్ డివిజన్ ఓ చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, నగర మాజీ మేయర్, మెహిదీపట్నం కార్పొరేటర్ మాజీద్‌హుస్సేన్‌తో కలిసి పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 30**

## మానవ సేవే.. మాధవ సేవ

మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగి సహాయకులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని టీ ఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. సోమవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెహ దీ నవాబ్ జంగ్ (ఎంఎన్‌జే) క్యాన్సర్ దవాఖాన ఆవరణలో 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో హైదరా బాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, మహ్మద్ అబ్దుల్ ముజీబ్, సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, ప్రచార కార్యదర్శి వైదిక్ శస్త్ర, సభ్యులు బొలిగిద్ద శంకర్, ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన యూనిట్ సభ్యులు శివకుమార్, చంద్రశేఖర్, ఈఎస్ఐ రాజ్ కుమార్,జిల్లా శాఖ ఏపీఆర్వో మహమ్మద్ అబ్దుల్ వహీద్, మహమ్మద్ ముస్తఫా షరీఫ్, మహమ్మద్ హబీబ్ చావూష్ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 30**



## ముమ్మరంగా వాహనాల తనిఖీ



ఉప్పుగూడ తొవ్వాలబావి హనుమాన్ ఆలయం వద్ద పోలీసులకు సూచనలు చేస్తున్న అదనపు డీసీపీ షేక్ జహంగీర్

చాంద్రాయణగుట్ట,అక్టోబర్ 30 : ఎన్నికల సందర్భంగా దక్షిణ మండలం పోలీస్ స్టేషన్ల పరిధిలో సోమవారం అదనపు డీసీపీ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో ఛత్రినాక ఏసీపీ పరిధిలో ప్రతి చౌరస్తాపై వాహనాలను తనిఖీలు చేశారు. నగదు, బంగారం, విలువైన వస్తువులు రవాణా అయ్యే అవకాశాలు ఉండటంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. వాహనం తనిఖీ చేసే క్రమంలో కెమెరాలను ఉపయోగిస్తున్నారు. అదనపు డీసీపీ షేక్ జహంగీర్ మాట్లాడుతూ.. వారం రోజులుగా దక్షిణ మండలం పరిధిలో అన్ని ఏసీపీ కార్యాలయాల అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో మేం ఉన్నామనే ధైర్యం నింపామని, ఎన్నికలు పూర్తి అయ్యే వరకు తనిఖీలు కొనసాగుతాయన్ని స్పష్టం చేశారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

మెహిదీపట్నం, అక్టోబర్ 30 : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. లంగర్‌హౌస్, గోల్కొండ, హుమాయూన్‌నగర్, ఆసిఫ్‌నగర్, టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్లు తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేశారు.


### నామినేషన్ల ఆఫీస్‌లను పరిశీలించిన డీసీపీ

కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్లను గోల్కొండ, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో అందించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం లంగర్‌హౌస్‌లోని గోల్కొండ తహసీల్దార్ కార్యాలయం, విజయ్‌నగర్ కాలనీలోని ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ బాలస్వామి సందర్శించారు. అక్కడ ఏర్పాట్లు పర్యవేక్షించి, నామినేషన్లను అందించడానికి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా బారికేడ్లను పెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి



ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు తమ వెంట రూ.50 వేల నగదు కంటే ఎక్కువ తీసుకెళ్లరాదని టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ సీహెచ్. శ్రీనివాస్ సూచించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా టప్పాచబుత్రా పీఎస్ పరిధిలోని పలు ప్రధాన రోడ్డులో సోమవారం తనిఖీలు నిర్వహించారు. కార్లు, ద్విచక్రవాహనాలను ఎస్సైలు అమ్జద్ షరీఫ్, అంబేద్కర్, సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. **- కార్వాన్, అక్టోబర్ 30**



కార్వాన్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ పర్యటించారు. సెంట్రింగ్ కార్మికులతో పన్నీపురా కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వామి యాదవ్‌తో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని సెంట్రింగ్ కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

**- కార్వాన్, అక్టోబర్ 30**